ప్రజాశక్తి

మంగళవారం 7 మే 2024 | 8 పేజీలు




ఎన్‌టిఆర్



కృష్ణా

బందరు అభివృద్ధికి బాటలు వేశాం



బందరు సభలో మాట్లాడుతున్న జగన్, పక్కన అభ్యర్థులు కృష్ణమూర్తి, చంద్రశేఖర్

- బహిరంగ సభలో సిఎం జగన్
- బాబు ఒత్తిడితో ఆన్‌గోయింగ్ పథకాల నిలిపివేత
- ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం సన్నగిల్లుతోంది


ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

గత ఐదేళ్ల కాలంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా బందరు ప్రాంత అభివృద్ధికి బాటలు వేశామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మచిలీపట్నంలో మున్సిపల్ కార్పొరేషన్ సెంటర్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ రూ.5,100 కోట్లతో బందరు పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. రూ.350 కోట్లతో చేపట్టిన ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు పూర్తికావచ్చాయన్నారు. ఇప్పటికే మెడికల్ కళాశాలను ప్రారంభించినట్లు చెప్పారు. ఈప్రాంతంలో భూముల సమస్యను పరిష్కరించామన్నారు. 14 గ్రామాల్లో పేదల సాగులో ఉన్న 7,200 ఎకరాల (మిగతా 2లో)

8న ఏచూరి గన్నవరం రాక

దావాజీగూడెంలో 9.30 గంటలకు సభ

వేదిక, సమయం మార్పు




ఏచూరి

ప్రజాశక్తి - గన్నవరం : ఈ నెల 8వ తేదీ ఉదయం 9.30 గంటలకు కృష్ణాజిల్లా గన్నవరం మండలం దావాజీగూడెం పామర్తినగర్‌లోని ఎస్‌విఆర్ కళ్యాణ మండపంలో ఇండియా వేదిక బలపరచిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సభ జరుగుతుందని ఎన్నికల సమన్వయ కమిటీ తెలిపింది. ఈసభలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పాల్గొంటారని తెలిపింది. ముందుగా అనుకున్న ప్రకారం సాయంత్రం 4 గంటలకు పాత అప్సర హాల్ స్థలంలో కాకుండా వేదిక, సమయంలో మార్పు చేసినట్లు తెలిపింది. అదే రోజున ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో ఈ మార్పు చేయాల్సి వచ్చినట్లు తెలిపింది. ఈమార్పును సిపిఎం, ఇండియా వేదిక కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు గమనించి ఏచూరి సభను జయప్రదం చేయాలని కోరింది.



గన్నవరం దశదిశ మార్చాలి



ప్రజాశక్తితో సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

... ఇంటర్వ్యూ మధ్య పేజీలో

10న విజయవాడలో ఇండియా వేదిక సభ

హాజరుకానున్న ఖర్గే, ఏచూరి, రాజా



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ పార్టీల నాయకులు

ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వేదిక నేతలు వెల్లడించారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో సోమవారం సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ పార్టీల నేతలు మాట్లాడారు. ఈ సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పాల్గొంటారని వెల్లడించారు. వీరితో పాటు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, ఎపి రాష్ట్ర ఇన్చార్జి మాణిక్ ఠాకూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, ఆమ్ ఆద్మీ రాష్ట్ర కార్యదర్శి శీరా రమేష్, ఇండియా వేదిక అభ్యర్థులు పాల్గొంటారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వేదిక నేతలు పిలుపునిచ్చారు. (పూర్తి వివరాలు మధ్య పేజీలో)

కొనసాగిన పోస్టల్ బ్యాలెట్

- మూడు రోజుల్లో పోలైన ఓట్లు 27,412
- కృష్ణాలో 11,190, ఎన్‌టిఆర్‌లో 16,222

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పోస్టల్ బ్యాలెట్ మూడో రోజు సోమవారం కూడా కొనసాగింది. గత మూడు రోజుల్లో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 27,412 పోస్టల్ బ్యాలెట్లను ఉద్యోగులు వినియోగించుకున్నారు. కృష్ణాజిల్లాలో 11,190 మంది, ఎన్‌టిఆర్ జిల్లాలో 16,222 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కృష్ణాజిల్లా గన్నవరంలో 1104 మంది, గుడివాడలో 1526, పెడనలో 1228, మచిలీపట్నంలో 2718, అవనిగడ్డలో 1396, పామర్రులో 1575, పెనమలూరులో 1643 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇతర జిల్లాల్లో ఉండి కృష్ణాజిల్లాలో విధులు నిర్వహిస్తున్న వారు మచిలీపట్నం పాండురంగ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 1489 మంది ఓట్లు వేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 61.40 శాతంగా నమోదైంది. ఈనెల మూడో తేదీ ఐదు గంటల వరకు నమోదైన పోస్టల్ బ్యాలెట్ వివరాలను, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనేందుకు ఉన్న గడువుపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డి.కె.బాలాజీ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఏడు, ఎనిమిది తేదీల్లో సైతం పోస్టల్



బ్యాలెట్‌ను నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో వినియోగించుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతంగా జరిగింది. గత మూడు రోజుల్లో జిల్లాలో 16,222 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడో రోజు బుధవారం 6,573 మంది ఉద్యోగులు ఓటు వేశారు. విజయవాడ ఐజిఎంసి స్టేడియం పోలింగ్ కేంద్రంలో 2,136 మంది (మూడు రోజుల్లో మొత్తం 5091 మంది), తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 360 మంది (మిగతా 2లో)

తనిఖీల్లో రూ.10 లక్షలు సీజ్

- రూ.2.35 లక్షల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, వీరులపాడు

మండలంలోని గుంటుపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు రూ.10 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం సిఐ ఎం సత్యనారాయణ, ఎస్సై అనూష, ఎస్ఎస్‌టి ఇన్చార్జి ఎం.శ్రీనివాసరావు గుంటుపల్లి రమేష్ నగర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, ఈ నగదు పట్టుబడింది. పోలీసుల తనిఖీలను గమనించిన కారులోని వ్యక్తి చెక్‌పోస్టుకు కొంత దూరంలో ముందుగానే కారు దిగి బ్యాగుతో వెళులుండగా పోలీసులు గమనించి పట్టుకున్నారు. ఆవ్యక్తి ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన కొమర నాగేంద్రబాబుగా పోలీసులు గుర్తించారు. సరైన రసీదులు లేనందున సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు పంపారు. అలాగే చింతపండు బస్తాల మాటున గంజాయి రవాణాకు ప్రయత్నించిన నలుగురిని తెలంగాణా పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం గ్రామానికి చెందిన ఈదర కష్ణ, అనుముల వెంకటరమణను పోలీసులు హనుమకొండలో అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీలేరుకు చెందిన సురేశ్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి తెలంగాణా రాష్ట్ర హన్మకొండ జిల్లా శాయంపేటకు చెందిన అబ్దుల్ రహీం, మధ్యప్రదేశ్‌కు చెందిన మైనర్‌కు (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

బందరు అభివృద్ధికి బాటలు వేశాం

భూములను రైతులకు అప్పగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మళ్లీ గెలిచిన తర్వాత బందరు వచ్చి అవే భూములను మిగిలిన వారికీ పంపిణీ చేస్తామన్నారు.

ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం సన్నగిల్లుతోంది

రైతు రుణమాఫీపై మొదటి సంతకం చేస్తామని, రూ.87,612 కోట్ల మేర వ్యవసాయ రుణాలు, రూ.14,205 కోట్ల మేర పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేశారని జగన్ గుర్తుచేశారు. ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. ఎందుకంటే బటన్ నొక్కిన ఆన్‌గోయింగ్ స్కీంల డబ్బులు అక్క చెల్లెమ్మల ఖాతాలో జమకాకుండా ఎన్నికల సంఘంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకువచ్చారని విమర్శించారు. ఇష్టానుసారం అధికారులను మార్చివేయిస్తున్నారన్నారు. ప్రజలకు అందాల్సిన మంచి జరక్కుండా చేస్తున్నారన్నారు. కేవలం పేదలకు మంచి చేసే జగన్ ఉండకూడదనే ఇవన్నీ చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రాధన్యత ఇస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ఈ బహిరంగ సభలో వైసిపి మచిలీపట్నం ఎంపి, ఎంఎల్‌ఎ అభ్యర్థులు సింహాద్రి చంద్రశేఖర్, పేర్ని కృష్ణమూర్తిని ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

జగన్ సభలో అపశృతి
తీవ్ర అస్వస్థతకు గురైన మహిళ

మచిలీపట్నంలో జరిగిన జగన్ సభలో అపశతి చోటు చేసుకుంది. సభకు వచ్చిన ఓ మహిళ తీవ్ర అస్వస్థతతో కుప్పకూలిపోయింది. ఆమె 6వ డివిజన్ వాలంటీర్‌గా పనిచేసి ఇటీవల రాజీనామా చేసిన కస్తూరిగా అక్కడున్న మహిళలు తెలిపారు. పోలీసుల సహకారంతో వైసిపి నేతలు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

తనిఖీల్లో రూ.10 లక్షలు సీజ్

ఇచ్చేందుకు చింతపండు, యూరియా బస్తాల మాటున గంజాయిని పెట్టి బస్సులో హన్మకొండ తీసుకొచ్చారు. బస్టాండ్‌లో వీరు అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో పోలీసులకు సమాచారం అందింది. ఎస్‌ఐ శ్రవణ్‌కుమార్ సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద నుంచి రూ.2.35 లక్షల విలువైన 9.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీలేరుకు చెందిన సురేష్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

కొనసాగిన పోస్టల్ బ్యాలెట్

(మొత్తం 687), కెబిఎన్ కళాశాలలో 574 మంది (మొత్తం 1145 మంది), మొఘల్రాజపురంలోని పిబి సిద్ధార్ధ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలలో 485 మంది (మొత్తం 1536), ఆర్‌ఒ ఆఫీసు కేంద్రంలో 90 మంది (మొత్తం 144), ఆంధ్రాలయోలా కళాశాలలో 414 మంది (మొత్తం 1177) ఓటు హక్కు వినియోగించుకున్నారు. తిరువూరు జడ్‌పి బాలికల హైస్కూల్‌లో 660 మంది (మొత్తం1830), మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 701 మంది (మొత్తం 1221), ఆర్‌ఒ ఆఫీసులో 49 మంది (మొత్తం 199), నందిగామ కెవిఆర్ డిగ్రీ కళాశాలలో 614 మంది (మొత్తం 1617), జగ్గయ్యపేట జెడ్‌పి బాలుర హైస్కూల్ సెంటర్‌లో 490 మంది (మొత్తం 1566) ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు.

ANNECURE 47

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

1. Name and address of candidate: **CHIGURUPATI BABU RAO, S/o.Bala Nageswara Rao, R/o.D.No.77-16-8A, Municipal School Road, Santi Nagar, Prakash Nagar, Vijayawada Urban-520015.**

Name of political party: **Communist Party of India (Marxist)**

Name of Election : **Andhra Pradesh State Legislative Assembly**

*Name of Constituency: **80-Vijayawada Central.**

I, **CHIGURUPATI BABU RAO** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Name of Court	Case No. and dated	Status of cases	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.14/2024	Investigation Pending	Sections 120B, 143, 153, 290, 506 r/w 149 IPC. Section7(1) of Criminal Law Amendment Act. Section 32 of Police Act. Participated in Anganwadi Agitation
2.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.85/2024	Summons	Sections 143, 188, 341, 290 r/w 149 of IPC. Section 30 of Police Act Staged Dharna
3.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5458/2023	Summons	Sections 341, 143, 188, 290 r/w 149 of IPC. Section 32 of Police Act. Staged Dharna
4.	I Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.234/2023	Investigation	Section 151 of CrPC Preventive Arrest
5.	II Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.224/2023	Investigation	Section 151 of CrPC Preventive Arrest
6.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5714/2023	Summons	Sections 143, 149, 188, 290 & 341 of IPC. Section 30 of Police Act. Staged Dharna
7.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.90/2024	Summons	Sections 341, 188, 290, 143 r/w 149 of IPC. Section 32 of AP Police Act. Staged Dharna
8.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.26/2023	Summons	Sections 143, 341, 283, 290, 188 r/w 149, 384 r/w 511 of IPC. Section 7(1) of Criminal Law Amendment Act. Staged Dharna, caused public nuisance and attempted to commit extortion
9.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.323/2022	Investigation	Section 151 of CrPC Preventive Arrest
10.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.90/2024	Summons	Sections 143, 149, 290 & 341 of IPC. Staged Dharna demanding to take stringent action against the accused who committed rape against mentally disabled girl.
11.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.577/2021	Investigation	Section 151 of CrPC Preventive Arrest
12.	Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.487/2021	Investigation	Section 151 of CrPC Preventive Arrest
13.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.885/2022	Summons	Sections 188, 269, 143 r/w 34 of IPC. Section 32 of Police Act. Staged Dharna demanding to solve Municipal Workers problems.
14.	Additional Junior Civil Judge's Court, Mangalagiri.	C.C.No.497/2021	Summons	Sections 353, 341, 143, 109 r/w 149 of IPC. Staged Dharna demanding to pay salary arrears to Panchayat Sanitation Workers of Amaravathi.
15.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.298/2020	Investigation	Section 151 of CrPC Preventive Arrest
16.	II Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5050/2019	Summons	Sections 341, 506, 186 r/w 34 of IPC. Staged Dharna demanding to pay salary arrears to the VMC Workers.
17	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.63/2018	Investigation	Section 151 of CrPC Preventive Arrest
18.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.646/2017	Investigation	Section 151 of CrPC Preventive Arrest
19.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.370/2027	Investigation	Section 151 of CrPC Preventive Arrest
20.	Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.536/2016	Investigation	Section 151 of CrPC Preventive Arrest
21.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.108/2016	Investigation	Section 151 of CrPC Preventive Arrest
22.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.978/2014	Investigation	Section 151 of CrPC Preventive Arrest
23.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.935/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
24.	I Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.331/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
25.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.127/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
26.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.768/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
27.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.599/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
28.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.372/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
29.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.274/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
30.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.875/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
31.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.847/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
32.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.100/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
33.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.36/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
34.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.632/2010	Investigation	Section 151 of CrPC Preventive Arrest
35.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.41/2010	Investigation	Section 151 of CrPC Preventive Arrest
36.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.489/2008	Investigation	Section 151 of CrPC Preventive Arrest
37.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.182/2002	Investigation	Section 151 of CrPC Preventive Arrest

Sl. No.	Name of Court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	NA		



తీన్మార్ డప్పులు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామీణ ప్రాంత యువత ఉద్యోగాలతో పాటు వివిధ కళలలో కూడా రాణించాలని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని సూరంపల్లి శివారు గ్రామం రామచంద్రపురంలో స్థానిక యువత కోరిక మేరకు వారికి తీన్మార్ బ్యాండ్ వాయిద్య పరికరాలు తన సొంత ఖర్చుతో ఆయన తన తల్లిదండ్రులు తోట సీతారావమ్మ, సీతారామయ్య జ్ఞాపకార్థం వితరణగా మనవడు తోట విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా తోట వెంకయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగ ఉపాధి కల్పనతో పాటు సాంస్కృతిక కళల్లో కూడా రాణించాలన్న సదాశయంతో తన తల్లిదండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా గ్రామీణ యువతకు ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు వివరించారు. వైఎస్ఆర్సిపి గ్రామ కన్వీనర్ కందిమళ్ల శ్రీనివాసరావు యూత్ కన్వీనర్ ప్రతిపాటి రాజా సహకార బ్యాంకు చైర్పర్సన్ తులిమిల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని గ్రామ వాలంటీర్లు122 మంది వాలం టీర్లు రాజీనామా చేశారని ఎంపీపీ కొడాలి సురేష్ తెలిపారు. గుడ్లవలేరు, డోకిపర్రు, అంగలూరు ,శేరిదగ్గుమిల్లి, శేరికల్వపుడి, వడ్లమాన్నాడు, వేమవరం, విన్నకోట సచివాలయాల నుంచి రాజీనామాలు చేశారన్నారు. మండలంలోని 17 సచివాల యాల్లో పనిచేస్తున్న 300 వాలంటీర్‌లలో 122 మంది వాలంటీర్‌లు రాజీనామా చేశాం్నారు. అంగలూరు -6, దోకిపర్రు-1లో 15, డోకిపర్రు -2లో 13, గుడ్లవల్లేరు -1లో 20 , గుడ్లవల్లేరు-2లో 18, శేరిదగ్గుమిల్లి- 10, శేరికల్వపుడి- 10, వడ్లమన్నాడులో 8, వేమవరంలో 5, విన్నకోట 14, పురిటిపాడు 3. చొప్పున రాజీనామా చేశారన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ నందు
ఇ.పి. నెం.26/2019 ఇన్ ఓ.యస్. నెం.30/2010

మధ్య
ఐత రామలింగేశ్వరరావు .... డిక్రీ హోల్డర్
మరియు
యం.ఇందిర మరియు ఇద్దరు .... జడ్జిమెంట్ డెటార్స్
టు,
నాగోతి రిషిత, తండ్రి : దుర్గా మల్లేశ్వరరావు,
డోర్ నెం. 9-79-7, ధర్మపురివారి వీధి, కొత్తపేట,
విజయవాడ. ఎన్‌టిఆర్ జిల్లా - 520 001.

పై నెంబరు దావాలో ఉదహరించిన ఎగ్జిక్యూషన్ పిటీషన్ నందు శ్రీ కోర్టువారు తమకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినా, తమరు తీసుకోనందున శ్రీ కోర్టువారు ది. 24-4-2024వ తేదీన పత్రికా ముఖంగా నోటీసులు జారీ చేయుటకు ఆర్డరు జారీ చేసియున్నారు. కావున తమరు ది. 09-05-2024 తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు గాని లేక మీ తరపున న్యాయవాది గారు గానీ హాజరు అయి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల శ్రీ కోర్టువారు పై ఉదహరించిన పిటీషన్ తమ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 09-05-2024

ఇట్లు
డి.బుచ్చిబాబు,
డిక్రీహోల్డర్ తరపు అడ్వకేటు,
సత్యనారాయణపురం, విజయవాడ.
ఫోన్ : 9490608033.

ముద్దరబోయిన ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామం లో సోమవారం యార్లగడ్డ వెంకట్రావు గెలుపును ఆకాంక్షిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు బండారు గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కొండేటి నాగరాజు పార్టీ సెక్రెటరీ నువ్వుల జయరాజు పాల్గొన్నారు.

లింక్ డాక్యుమెంట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట పట్టణ వాస్తవ్యులు దినవాహి యోగానంద్ సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం. 2552/2008 పోయినది. ఇంటి నుండి జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు బైక్ పై వెళ్ళుతుండగా మార్గమధ్యంలో లింక్ డాక్యుమెంట్ జారి పోయినది. సదరు లింక్ డాక్యుమెంట్ దొరికిన వారు సెల్ నెం. 99491 19011కు ఫోన్ చేసి ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

వర్ల కుమార్ రాజాను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-పెదపారుపూడి తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేయడానికి తమ వంతు సహకారం అందించాలని పామర్రు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా సతీమణి వర్ల విశ్రమ అన్నారు. సోమవారం ఆమె ఆ పార్టీ మహిళా కార్యకర్తలతో మండల కేంద్రమైన పెదపారుపూడిలో ఇంటింటికి వెళ్లి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్ రాజాను, మచిలీపట్నం ఎన్డీఏ కూటమి పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాల మేనిఫెస్టో కర పత్రాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్, నాయకురాలు నత్త వాణి, పూనుకొల్లు ప్రసాద్, పునుకొల్లు కన్నబాబు, చాపరాల రాణి, కోగంటి జ్యోతి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్ స్వర్ణలత

పామర్రు మండలం లోని బల్లిపర్రు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొప్పన స్వర్ణలత తీర్థం పుచ్చుకున్నారు. కుమార్ రాజా ఆమెకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

203 పోస్టల్ బ్యాలెట్లు వినియోగం

ప్రజాశక్తి-గన్నవరం : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్లను ఉపయో గించుకున్నారు. మొత్తం 203 మంది ఓటు హక్కును వినియో గించుకున్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జెసి గీతాంజలి శర్మ ఆధ్వర్యంలో పోలింగ్ జరిగింది.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: BHADRADRI KOTHAGUDEM
DOP.No.25 OF 2023

BETWEEN:
Hari Androws .... Petitioner
AND
Hari Lucy Sanjana @ Armi Lucy Sanjana .... Respondent

To
Hari Lucy Sanjana @ Armi Lucy Sanjana, W/o. Hari Androws, D/o. Armi Vijay Kumar, Age: 24 years, Occ: Private works, R/0. H.No.76-17-262, Urminal Nagar, Bhavanipuram, Vijayawada-12, Andhra Pradesh.

Please take notice that the above OP filed by the petitioner for dissolution of marriage against you and you shall appear before the above said Hon'ble court on 12.06.2024 at 10.30 A.M. in person or through an Advocate. In default you would be set exparte and the above case will be adjudicated by the Hon'ble court, in your absence.

By order of the Hon'ble court.

Kothagudem,
Date:09-05-2024

ARIKALA RAVI KUMAR,
PITTALA RAMA RAO,
ADVOCATES, KOTHAGUDEM
Mobile 9440161575

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NANDIGAMA
O.S.NO.8 OF 2015

Between:
Para Seetharathnam .....Plaintiff.
Vs
Boddukolla Bala Swamy and others. …Defendants

R-8. Boddukolla Vijay S/o late Bala Swamy, R/o Chevitikallu Road, Sanjeeva Nagar, Kanchikacherla Village and Mandal, NTR District.
R-10. Boddukolla Marthamma W/o late not known, R/o Chevitikallu Road, Sanjeeva Nagar, Kanchikacherla Village and Mandal, NTR District.
R-12. Boddukolla Devamani W/o not known, R/o Bodada Vilalge,Veerullapadu Mandal, NTR District.
R-13. Boddukolla Joji Mery W/o not known, R/o Chandarlapadu Village and Mandal., NTR District.
R-14. Boddukolla Swarupa W/o not known, R/o Chandapuram Village, Nandigama Mandal, NTR District

పై నెంబరు దావాలో బోడ్డుకోళ్ళ బాలస్వామి చనిపోయినందున అతని తరుపున మిమ్మల్ని వారసులుగా చేర్చుట కొరకు I.A.NO. 43/ 2023 పిటిషన్ నందు మిమ్మల్ని రెస్పాడెంట్స్ గా చేర్చి, పలుమార్లు నోటిసులు పంపించి యున్నను సదరు నోటిసులు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు పై రెస్పాడెంట్స్ అయిన మీకు సమన్లు అమలుజరుపుటకు పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు అమలు చేయవలెనని ఆదేశించి యున్నారు. కావున పై రెస్పాడెంట్స్ అయిన మీరు ది.15-05-2024 తేదికి వాయిదా వేయగా సదరు వాయిదా తేదిన మీరందరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి తమకు గల ఆక్షేపణలు కోర్టు వారికి తెలియ చేసుకోనగలందులకు లేని యెడల తమ పరోక్షమందు తీర్మానము చేయ బడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో

షేక్ కరీముల్లా,
న్యాయవాది, నందిగామ
Nandigama
Date:02.05.2024
Cell :9949119011

ANNEXURE - 27
(CHAPTER 3, PARA 3.5)
FORMATS C-1 TO C-5

This may be published in Newspapers and TV from the day following the last date forwithdrawalof candidature and upto two days before the date of poll

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **DEVINENI AVINASH S/O D.RAJASEKHAR (NEHRU)**
RESIDENT OF D.NO : 48-4-16,ASHOK GARDENS, GUNADALA, VIJAYAWADA – 520004.NTR DISTRICT.AP.

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS**

Name of Election : **GENERAL ELECTIONS AP.STATE ASSEMBLY - 2024**

*Name of Constituency : **81-VIJAYAWADA EAST ASSEMBLY CONSTITUENCY**

I DEVINENI AVINASH , a candidate for theabovementioned election, declare for public information the following details aboutmy criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	NOT APPLICABLE	FIR NO: 447/2017 Machavaram PS	UNDER INVESTIGATION	U/S.143.188,290 of IPC
2.	NOT APPLICABLE	FIR NO:570/2015 Patamata PS	UNDER INVESTIGATION	Dharna Case U/S 143,341 & 188 IPC, Sec 30 of AP Police Act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- DEVINENI AVINASH, Y.S.R.C.P VIJAYAWADA EAST - 81

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
7 మే 2024

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో యువత భవిష్యత్తుకు సీఎం జగన్ ఎంతో కషి చేస్తున్నారని పార్టీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. గుడివాడ ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యూత్ ఫర్ చేంజ్ సంస్థ వ్యవస్థాపకుడు, ఆప్ పార్టీ నాయకులు చోరగుడి నితీష్ చంద్ర, పెద్ద సంఖ్యలో యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుక్కిపాటి శశి భూషణ్, కొడాలి చిన్ని, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ నితీష్ చంద్ర, సంస్థ సభ్యులకు పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. గుడివాడలో కొడాలి నాని గెలుపునకు తామంతా కషి చేస్తామని పార్టీలో చేరిన యువత పేర్కొన్నారు. యూత్ ఫర్ చేంజ్ సభ్యులు ఉదయ్ కిరణ్, రాజేష్, నాని, మణిదీప్, నిఖిల్ చంద్ర, సన్నీ, శ్యామ్, శివ, నూర్, సురేష్, ప్రేమ్, మహేష్, అభినయ్, శంకర్ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.



బుద్ధప్రసాద్ విజయం కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి-చల్లపల్లి : టీడీపీ, బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యునిగా పోటీ చేస్తున్న మండలి బుద్ధప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ కుమార్తె కనపర్తి అవనిజ చల్లపల్లిలో సోమవారం ప్రచారం నిర్వహించారు. సాయినగర్, పద్మావతి హాస్పిటల్ రోడ్, భవగ్ని నగర్, గంగుల వారిపాలెం ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరు లోని ఒకటి, మూడు, నాలుగు వార్డులలో కుటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ కోడలు సాయి సుప్రియ ఆధ్వర్యంలో స్థానిక జనసేన, టిడిపి, బిజెపి నాయకులుతో కలసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

10న విజయవాడలో ఇండియా వేదిక సభ

● హాజరుకానున్న జాతీయ నేతలు

ప్రజాశక్తి-విజయవాడ : ఇండియా వేదిక పార్టీలైన సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయా పార్టీల నాయకులు తెలిపారు. విజయవాడ గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎఐసిసి కార్యదర్శి హెయప్పన్, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఆమ్ ఆద్మీ నాయకులు పరమేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడలోని మూడు నియోజకవర్గాల్లో ఇండియా వేదిక అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. సెంట్రల్ నియోజకవర్గం నుంచి చిగురుపాటి బాబూరావు (సిపిఎం), పశ్చిమ నుంచి జి.కోటేశ్వరరావు (సిపిఐ), తూర్పు నియోజకవర్గం నుంచి పి.నాంచారయ్య (కాంగ్రెస్), విజయవాడ పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా వల్లూరు భార్గవ్ పోటీ చేస్తున్నారని తెలిపారు. వీరి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, సిపిఐ ఆలిండియా కార్యదర్శి డి.రాజా, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మాణిక్ ఠాకూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, ఆమ్ ఆద్మీ రాష్ట్ర కార్యదర్శి శీరా రమేష్ పాల్గొంటారని తెలిపారు. మూడు నియోజకవర్గాల పరిధిలోని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లౌకికశక్తులు, రాజ్యాంగ పరిరక్షణా కమిటీ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. విజయవాడతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఇండియా వేదిక తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. బిజెపి, టిడిపి, జనసేన, వైసిపిలకు ధన బలం ఉంటే సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీలకు జనం బలం ఉందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎఐసిసి కార్యదర్శి హెయప్పన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి ఎం చౌహాన్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్‌లో ఎర్రజెండా ఎగురవేస్తాం

● 59వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయవాడ : ఈ ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజా మద్దతుతో ఎర్రజెండా ఎగురవేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. 59వ డివిజన్ సింగ్‌నగర్‌లో ప్రాంతాలో ఆయన సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్ బాబురావుతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి, దానికి పొత్తు, తొత్తులుగా ఉన్న టిడిపి, వైసిపిలకు ప్రజలు బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నారన్నారు. ఈక ఆర్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు చిట్టి, కెవిపిఎస్ నాయకులు ఆంధ్ర మాల్యాద్రి, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం సెంట్రల కార్యదర్శి రమణరావు, నక్కా సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో... విజయవాడ నగరాభివృద్ధికి సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాల్సిన కర్తవ్యం ఎంతైనా ఉందని ఇండియా వేదిక బలపరిచిన సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ ఇతర లౌకిక శక్తులు, ప్రజాసంఘాలు, కార్మికులతో కలిసి బాబూరావు 29వ డివిజన్‌లోని బావాజిపేట, దుర్గాపురం, గులాబితోట, అలాగే హనుమాన్‌పేట, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ పార్టీల నేతలతో కలిసి ప్రచార వాహనంపై బాబూరావు ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ...ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో


బాబురావుకు హారతి ఇస్తున్న మహిళలు

గెలిపించినట్లయితే విజయవాడను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలం నుంచి వైసిపి, టిడిపి పాలనలో విజయవాడ నగరం పూర్తిగా నిలిచిపోయిందని అన్నారు. మౌలిక వనరుల కల్పనలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కెవి భాస్కరావు, నక్కా సాంబశివరావు, యువజన కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీను, సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, పార్టీ జిల్లా నాయకులు ఎ వెంకటేశ్వరరావు, సిహెచ్ సైదులు, నాయకులు ఎం బాలాజీ, ఎం శివ, జట్టి వెంకటేశ్వరరావు, యు శివ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం దశా దిశ మార్చాలి

● ప్రజాశక్తితో సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

"గన్నవరం నియోజకవర్గం వ్యవసాయ ప్రాంతం. పారిశ్రామికంగా కొంత అభివద్ధి చెందుతోంది. ప్రతి రైతుకీ సాగునీరు, ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించాల్సిన అవసరం ఎంతో ఉంది" అని ఇండియా వేదిక బలపరచిన సిపిఎం గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. పదిహేళ్లుగా ప్రజా ప్రతినిధులు మాటలు తప్ప చేతల్లో పనులు సాకారం చేయలేదన్నారు. ధన రాజకీయాలనే నమ్ముకుంటున్నారని అన్నారు. ఆ తర్వాత పెట్టిన ఖర్చునంతటినీ ఏ విధంగా రాబట్టాలని చూస్తున్నారని విమర్శించారు. సంపాదనపై ధ్యాస తప్ప ప్రజలకు మేలు చేసే ఉద్దేశం కనిపించడంలేదన్నారు. భూ సమస్యలు ఎన్నో పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటి గురించి పట్టించుకోవడంలేదన్నారు. నియోజకవర్గ పరిస్థితులపై ఆయన ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రజాశక్తి - గన్నవరం :

ప్రశ్న : మీ మీ ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోంది ?

నియోజకవర్గంలో 84 గ్రామాలున్నాయి. ఏ గ్రామం వెళ్లినా ప్రపజల నుంచి సానుకూలమైన స్పందన లభిస్తోంది. ప్రజా సమస్యలపై మేము చేసిన పోరాటాలకు సంఘీభావంగా ప్రజలు ఆదరిస్తున్నారు. కార్మికులు, కర్షకులు, ప్రజా సంఘాల నుంచి మంచి స్పందన వస్తోంది. మీకు మేమున్నామంటూ కార్మికులు చెప్పడం విశేషం. ఇండియా వేదిక, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల సహకారంతో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నాం. సమన్వయంతో ముందుకు సాగుతున్నాం.

ప్రశ్న : నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే హామీలేమిటి ?

నియోజకవర్గంలో కొన్ని ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాగు, తాగునీటి ఇబ్బందులు పెరిగిపోయాయి. పేదలకు ఇళ్ల స్థలాలు పూర్తిగా అందలేదు. రాజకీయ అవినీతితోపాటు అధికారుల అవినీతి పెరుగుతోంది. ఈ సమస్యల పరిష్కారానికి పని చేయాల్సిన అవసరం ఇక్కడ కనిపిస్తోంది. డబ్బు రాజకీయాలకు ప్రత్యామ్నాయ రాజకీయాలను చూపడం కోసమే ఎన్నికల బరిలోకి దిగాం. సాగు, తాగునీటి సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. పేదలకు ప్రభుత్వ భూములు అందించాలనేది మా ఆశయం. ఈ సమస్యలపై పాలకులను నిలదీ యడం, అధికారుల వద్ద ఆందోళనలు చేయడం మా పని.



ప్రశ్న : నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలేమిటి? మీరేం చేస్తారు?

ఏలూరు కాల్వ పూడిక తీయించడం, గుర్రపు డెక్క తొలగించడం, మైనర్ కాల్వల ఆధునికీకరణ వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. చెరువుల పూడికతీత, వాటిని నీటితో నింపడం, ప్రభుత్వ భూములను పేదలకు దక్కేలా చూడటం, సాగర్ కాల్వలకు నీరు వచ్చేలా చేయడం వంటికి కూడా ప్రధానంగా ఉన్నాయి. వీటి పరిష్కారానికి కృషి చేస్తాం. పట్టాలిచ్చి భూములు చూపని పేదలకు భూమి అప్పగించే కార్యక్రమం చేయపడతాం. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు, వీరపనేనిగూడెం, మల్లవల్లి పారిశ్రామిక వాడల అభివృద్ధికి, మెట్ట ప్రాంతంలో పోలవరం కాల్వపై ప్రభుత్వం ద్వారా శాశ్వత ప్రాతిపదికన మోటార్ల ఏర్పాటుకు, బ్రహ్మయ్య లింగయ్య చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు, చెరువులన్నీ తవ్వి పోలవరం నీటితో నింపేందుకు, కాల్వల ఆధునీకరణకు కృషి చేస్తాం.

ప్రశ్న : ప్రస్తుత వైసిపి, గత టిడిపి పాలన ఎలా ఉందంటారు ?

ప్రస్తుత వైసిపి పాలనలో పైరవీలు పెరిగిపోతున్నాయి. పేదవాడి భూమికి రక్షణ లేదు. ప్రభుత్వం ఇచ్చిన కొండగట్టు పట్టాలో భూమిని తవ్వేస్తూ కోట్లు గడిస్తున్నారు. యువతకు ఉపాధి కల్పన లేదు. నీతివం తమైన రాజకీయాలు చేసే ప్రజాప్రతినిధులు కరువయ్యారు. పుచ్చలపల్లి సుందరయ్య తదితర నేతలు అవినీతి రహిత పాలన సాగించారు. నవరత్నాల పేరుతో ప్రజలకు పావలా ఇచ్చి వారిపై రూపాయి పావలా భారాలు వేసిన పరిస్థితి ఉంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయి. ఇసుక కొరతతో కార్మికుల పనులు లేకుండా పోయాయి. ప్రభుత్వ ఉద్యోగుల బాధ వర్ణాతీతంగా ఉంది. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం ప్రమాదంలో పడింది. దానితో దోస్తీ కట్టిన టిడిపి, జనసేన, పరోక్షంగా మద్దతు పలుకుతున్న వైసిపి తగిన మూల్యం చెల్లిస్తాయి. టిడిపి, జనసేన, బిజెపి కలిసి ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యాయి. సూపర్ సిక్స్ పేరుతో కూటమి పార్టీలు అమలు చేయలేని వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీనిపై ప్రజలు ఆలోచిస్తున్నారు. రెండు ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకపోవడంతో గన్నవరం నియోజకవర్గంపై తీవ్రంగా పడింది.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం ధ్యేయమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సక్రమంగా అందరూ వినియోగించుకొనుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ కలెక్టర్ సోమవారం సందర్శించి అక్కడ అధికారులు చేసిన ఏర్పాట్లు, పోలింగ్ జరుగుతున్న విధానం పరిశీలించారు. ఈనెల 4వ తేదీన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఈనెల 5వ తేదీన ఓపిఓలు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఈ నెల 7, 8 తేదీల్లో వారికి ఎక్కడ ఓటు ఉన్నదో ఆ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వద్ద దరఖాస్తు చేసుకుంటే అక్కడే వారు ఓటు హక్కు వినియోగిం చుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక క్యాజువల్ లీవ్ కూడా మంజూరు చేసిందన్నారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు, కలెక్టరేట్ సూపరెంటెంట్ తేజ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, తాసిల్దారు తోట సతీష్ పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్‌కు సర్వం సిద్ధం

- ● ఓటర్లు 1052 మందికి
- ● జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో ఈనెల 7, 8వ తేదీ మంగళ బుధవారాలలో హెూమ్ ఓటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు అన్నారు. జిల్లాలో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ఓటింగ్ శాతం పెంచవచ్చని, ఈ కార్యక్రమంలో భాగంగా కదలలేని పరిస్థితిలో ఉన్న వద్దులు, విభిన్న ప్రతిభావంతులకు "హెూమ్ ఓటింగ్" విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టామన్నారు. హెూమ్ ఓటింగ్ కు జిల్లాలో 1052మంది అంగీకారం కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరికి ఈ నెల 7, 8 వ తేదీ మంగళ, బుధ వారాల్లో ఎన్నికల సిబ్బంది "హెూమ్ ఓటింగ్" కు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి హెూమ్ ఓటింగ్ కు చర్యలు తీసుకుంటారన్నారు. ఇందుకు సంబంధించి ఓటర్లకు ముందుగానే సమాచారం ఇచ్చామన్నారు. హెూమ్ వోటింగ్ విధానంలో సెక్టోరల్ ఆఫీస్, మైక్రో అబ్జర్వర్ , పోలింగ్ బూత్ అధికారి, ఆర్మ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్ ఉంటారని, వోటింగ్ ప్లాటుఫారం ఏర్పాటుచేసి, వోటింగ్ విధానం పూర్తి సీక్రెట్ ఓటింగ్ గా జరిగేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం లో 85 సంవత్సరాలు పైబడిన 210 మంది ఓటర్లు, 94 మంది పిడబ్ల్యుడి ఓటర్లు, విజయవాడ వెస్ట్ నియోజవర్గ పరిధిలో 85 సంవత్సరాలు పైబడిన 67 మంది, 36 మంది పిడబ్ల్యుడి ఓటర్లు, విజయవాడ సెంట్రల్ నియోజవర్గ పరిధిలో 85 సంవత్సరాలు పైబడిన 117 మంది, 74 మంది పీడబ్ల్యుడి ఓటర్లు, తిరువూరు నియోజవర్గంలో 85 సంవత్సరాలు పైబడినవారు 70 మంది, 60 మంది పీడబ్ల్యుడి ఓటర్లు, మైలవరం నియోజకవర్గంలో 85 సంవత్సరాలు పైబడిన 48 మంది, 17 మంది పిడబ్ల్యుడి ఓటర్లు, నందిగామ నియోజకవర్గంలో 85 సంవత్సరాలు పైబడిన 49 మంది ఓటర్లు, 60 మంది పిడబ్ల్యుడి ఓటర్లు హెూమ్ ఓటింగ్ కు అంగీకారం తెలిపారన్నారు.

దేశ భవిష్యత్తు కోసం

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తు- మోపిదేవి : దేశంలో ప్రజా స్వామ్యం పరిరక్షణకు ప్రజల భవిష్యత్తుకు కోసం ఇండియా వేదిక అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం నాయకులు వాకా రామచంద్రరావు పిలుపునిచ్చారు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ బలపరిచిన ఇండియా వేదిక అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి ఎన్నికల ప్రచారం మండల కేంద్రమైన మోపిదేవిలో సోమవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముమ్మర ప్రచారం చేపట్టగా మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వామపక్ష పార్టీలు కూడా బలపరుస్తున్నందున అందే శ్రీరామ్ మూర్తికి విజయం చేకూర్చాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. వందలాది మంది మహిళలు వెంటరాగా శ్రీరామ్మూర్తి ప్రధాన సెంటర్లోని దుకాణదారులకు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కావాలంటే కాంగ్రెస్ గెలుపే ముఖ్యమన్నారు. దానితోపాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ప్రతి పేద కుటుంబానికి రూ అయిదు వేల ఆర్థిక సహాయం, ఇల్లు లేని ప్రతి పేదవానికి రూ 5 లక్షల నిర్మాణం, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఉపాధి హామీ కూలి రోజుకు 400 రూపాయలు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రతి సంవత్సరం 30 లక్షల ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా తనకు బందరు పార్లమెంట్ అభ్యర్థిగా గొల్లు కష్ణకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండి ఆదిశేషు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు అందే లెనిన్, నియోజకవర్గ స్పీక్ పర్సన్ కోటేశ్వరమ్మ, మహిళా నాయకురాలు జరుగు నాగరాజ్యం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.


అంది శ్రీరామమూర్తి తరపున ప్రచారం నిర్వహిస్తున్న ఇండియా వేదిక నాయకులు

పోస్టల్ బ్యాలెట్లో పలువురు ఓట్లు గల్లంతు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాల్లో ఓటర్లుగా ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. అయితే ఓటు హక్కు వినియోగిచుకునేందుకు వచ్చిన ఉద్యోగులకు అక్కడ విధినిర్వహణలో ఉన్న ఎన్నికల సిబ్బంది చెప్పిన సమదానంతో అవాక్కయ్యారు. మీ ఓటు ఇక్కడ లేదు మీరు ఎక్కడ దరఖాస్తు చేశారో అక్కడకి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలని సమాధానం ఇచ్చారు. తమ ఓట్లు అసలు ఎక్కడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . తాము సమయానికి పారం 12 దరఖాస్తు చేసుకున్న తమకు ఓటు హక్కు అవకాశం ఎందుకు రాలేదని పలువురు ఉద్యోగులు ప్రశ్నించగా దరఖాస్తు చేసిన తర్వాత ఇచ్చిన ఏక్నాలజ్‌మెంట్ ఉంటే చూపండి ఓటు హక్కు కల్పిస్తామని సమాధానం ఇచ్చారు. అయితే దరఖాస్తు చేసిన సమయంలో కొన్ని చోట్ల ఎక్నాలజ్‌మెంట్ ఇవ్వలేదని ఉద్యోగులు పేర్కొన్నారు. అయితే అధికారుల చెప్పిన సమాధానంతో ఓటు హక్కు వినియోగిచుకోవాడని వచ్చిన పోలీసులు, తో సహా పలు విభాగాల ఉద్యోగులు వెనుదిరిగి వెళ్లారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్పందించి తమకు ఓటు వేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.


భళే చిత్రాలు



రాష్ట్రంలో ఈనెల 13న ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఓటు, దాని ప్రాధాన్యత గురించి అధికారులు వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగా 'ఐ ఓట్ ఫర్ షూర్' అంటూ విజయవాడలో వినూత్నంగా ఏర్పాటు చేసిన చిత్రాన్ని సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, ఎస్.ఢిల్లీరావు, జెసి సంపత్‌కుమార్ తిలకించారు.

బిబిగూడెం రైతులకు ఎంతో మేలు చేశా : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : రైతాంగ సమస్య పరిష్కరించడం ద్వారా బిబిగూడెంకు ఎంతో మేలు చేశానని వైఎస్ఆర్సిపి అభ్యర్థి వల్లభనేని వంశీ అన్నారు. సోమవారం మండలంలోని బిబి గూడెం, గోపవరపు గూడెం, గొల్లనపల్లి, చిక్కవరం గ్రామాల్లో ఆయన విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భరత్ రెడ్డి ఆయనతో పాటు ఉన్నారు. బీబీ గూడెంలో వంశీ మాట్లాడుతూ ఈ గ్రామంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. గ్రామంలోని అన్ని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేదలకు ఇళ్ల స్థలాలు


ప్రచారం నిర్వహిస్తున్న వంశీ

ఇచ్చినట్లు తెలిపారు . తాను మేలు చేశాను అని గుర్తిస్తే మళ్లీ ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. పార్టీ నాయ కులు సామల ఆంజనేయులు, తమ్మిశెట్టి రఘుబాబు, పడమట సురేష్, గోపవరపు గూడెం సర్పంచ్ నల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని, రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మచిలీపట్నం పార్లమెంటు సభ్యునిగా చంద్రశేఖరకు, నియోజకవర్గ ఎమ్మెల్యే తనకు ఓటు వేయాలని పామర్రు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ అభ్యర్థించారు. సోమవారం పమిడిముక్కలు మండలంలోని వీరంకిలాకు, పమిడిముక్కల, కష్టాపురం తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఒడి, రైతు భరోసా, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. నియోజకవర్గంలో జరిగిన


ప్రచారం నిర్వహిస్తున్న కైలే

అభివద్ధిని చూసి తనకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, ఏనుగు మస్తానావు, ముల్లపూడి నాగార్జున, పెనుమత్స రమేష్, సుబ్రహ్మణ్యం, బండపల్లి శ్యామ్ పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు : కొడాలి

ప్రజాశక్తి-గుడివాడరూరల్: చంద్రబాబును నమ్మితే మళ్లీ ప్రజలు మోసపోతారని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కల్వపూడి అగ్రహారం, పర్నాస, గుంటాకోడూరు, లింగవరం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సాధ్యం కాని హామిలను మ్యానిఫేస్టోలో పెట్టి చంద్రబాబు మోసం చేయడానికి చూస్తున్నాడన్నారు. గతంలో ఎన్నడూ జరగని మంచి రాష్ట్రంలో జరిగిందన్నారు. ప్రజలందరూ తమ రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, మార్కెట్ యార్డు ఛైర్మన్ మట్టా నాగమణి, జడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, కారే జోసఫ్, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి అనిమిరెడ్డి కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఆలమూరి సుభాష్ చంద్రబోస్, కస్తూరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆలమూరు చంద్రశేఖర్ సౌజన్యంతో సోమవారం 200 లీటర్లు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులైన మైలవరం లైన్స్ క్లబ్ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ మైలవరం అధ్యక్షులు చలువాది మధుసూదన్ రావు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు ఐ నీడ్స్ పుల్లారెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా వేసవిలో నెలరోజుల పాటు మజ్జిగ శిబిరాన్ని ఈ కార్యక్రమంలో కష్టాల శివ, మల్లికార్జున రావు, చిన్నం అప్పారావులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లకు తావివ్వొద్దు

ప్రజాశక్తి - గంపలగూడెం : సైబర్ నేరగాళ్లకు తావు ఇవ్వద్దని గంపలగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) మేనేజర్ తోట బాబూరావు కోరారు. ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక బ్రాంచ్‌లో సోమవారం వినియోగదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, బాబూరావు మాట్లాడుతూ, నేరగాళ్లు ఆధార్ నంబర్ చెప్పండి, ఓటిపిని పంపండి, మీకు లక్షల్లో ఆఫర్లు వస్తున్నాయి. తదితర ఆసక్తికర మాటలు చెప్పి ఫోన్ ద్వారా కవ్విస్తారని చెప్పారు. అమాయకంగా అటువంటి నేరగాళ్లు అడిగిన సమాచారాన్ని మనం షేర్ చేస్తే నష్టానికి గురవుతామన్నారు. బ్రాంచ్ పరిధిలో ఉన్న గ్రామాల వినియోగదారులు ప్రత్యేకించి, ఈ విషయం తెలుసుకోవాలన్నారు. పొరపాటున అటువంటి సమస్యలు ఎదురైనప్పుడు సైబర్ కస్టమర్ కేర్ నెంబర్ 1930కి ఫోన్ చేయమని చెప్పారు. తక్షణమే ఆ పని చేసినట్లయితే పోయిన సొమ్మును రికవరీ చేసే అవకాశం దాదాపు ఉంటుందన్నారు. పై వివరాలను గమనంలో ఉంచుకొని జాగ్రత్త పడాలని బాబూరావు కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : నల్లగట్ల

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎన్నిక లకు సమయం దగ్గర పడిందని ప్రతి నాయ కుడు, కార్యకర్త జాగ్ర త్తలు పాటిం చాలని తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు తెలిపారు. మండలంలోని తునికిపాడు


ప్రచారంలో నల్లగట్ల స్వామిదాస్

భగవాన్లపురం గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఓట్లు ఎలా వేయించాలి, ఎలా వేయాలి అనే అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇన్ని రోజులు శ్రమించిన శ్రమంతా పోల్ మేనేజ్‌మెంట్‌లో లేకపోతే సమస్యలు వస్తాయని అన్నారు. కాలయాపన చేయొద్దని కార్యకర్తలకు చెప్పారు.

బ్యాంకులను ముంచిన వారిని ఓడించాలి

సిపిఐ పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : బ్యాంక్‌లకు వేల కోట్లు టోకరా పెట్టిన ఘనాపాటీలకు తమ ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఇండియా వేదిక బలపరచిన సిపిఐ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన 'మీట్‌ది ప్రెస్'లో ఆయన మాట్లాడుతూ వివిధ బ్యాంకులకు రూ.5,700 కోట్లు ఎగనామమం పెట్టిన వారు...ఇళ్లు కట్టుకునే వారిని నుంచి డబ్బులు దండుకునే వారిని ప్రోత్సహిస్తూ, ప్రజాధనాన్ని దోచుకునే పశ్చిమ నియోజకవర్గంలోని వైసిపి, బిజెపి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ముస్లిం రిజర్వేషన్లపై బిజెపి పశ్చిమ అభ్యర్థి తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన, ఆ పార్టీకి పరోక్షంగా మద్దతిస్తున్న వైసిపిలను ఓడించాలని కోరారు. ప్రజల కోసం పోరాడే వారిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'కంకి-కొడవలి' గుర్తుపై ఓటు వేసి తనను గెలిపంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండియా వేదిక అభ్యర్థులకు విజయం చేకూర్చాలని కోరారు.

విస్తృతంగా ప్రచారాలు

ప్రజాశక్తి - వత్సవాయి : బిజెపి బలపరిచిన టిడిపి అభ్యర్థిని, వైసిపి అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు విజయవాడ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వల్లూరి భార్గవ్ అన్నారు. సోమవారం పెనుగంచిప్రోలు మండలంలోని ముచ్చింతాల, ముల్లపాడు తదితర గ్రామాల్లో ప్రచార యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయనున్నట్లు, ప్రతి పేద విద్యార్థి చదువుకోటానికి ఒకటవ తరగతి పోస్ట్ గ్రాడ్యుడి వరకు ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఒక మహిళకు నెలకు 8333 రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు కనీస వేతనం రూ.400 లు జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి నాగేశ్వరరావు, సిపిఐ సెక్రటరీ శివాజీ, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు ఎర్ర కుమారస్వామి, బ్లాక్ వన్ అధ్యక్షులు సనే రామారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్ని పాక వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి తాంతియా ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : కూలీలు, రైతులు, కార్మికులు, వ్యాపారాలు, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోను, రాష్ట్రంలోను అధికారులకు రావాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గ అభ్యర్థిని లాం తాంతియా కుమారి పేర్కొన్నారు. తిరువూరు మండలంలోని చిట్టేల, ఆంజనేయపురం, చౌటపల్లి, జి.కొత్తూరు,చిక్కుల్లగూడెం, గానుగపాడు, చింతలపాడు గ్రామా లలో ఆమె సోమవారం కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాంతియా కుమారి ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశం, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని కానీ నేడు స్వార్ధపరుల చేతుల్లో అవినీతిమైపోయిందని అవేదన వ్యక్తం చేశారు. టిడిపి, వైసిపి ఒరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు నాయకులు, కె.నాగేశ్వరరావు, చక్రాల హరిబాబు, గంగిరెడ్డుల రాధాకృష్ణ, గంధం శ్రీనివాసరావు, చావల రంగ, చిన్నంశెట్టి నాగేశ్వరరావు, మత్తి మోహనరావు, సిపిఎం నాయకులు ఆకుల రవి, సిపిఐ నాయకులు నాగుల్ మీరా పాల్గొన్నారు.

వికలాంగుల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ

జగ్గయ్యపేట : వికలాంగుల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అని టిడిపి ప్రతిభావంతులూ గుంజ రాము, బత్తుల రాజేష్, బత్తుల జ్వాల అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జగ్గయ్యపేట పట్టణం, మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలోని వికలాంగులను కలిసి వారి సంక్షేమం కోసం ఎన్డీఏ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ సందర్భంగా గుంజ రాము మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాక్షిక అంగవైకల్యం ఉన్న వికలాంగునికి ప్రతి నెల 6,000 పెన్షన్, పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి రూ.10వేల పెన్షన్ అందిస్తారని చెప్పారు. సబ్సిడీ రుణాలు పథకం పునరుద్ధరణ, ప్రతి సంవత్సరం మూడు చక్రాల వాహనాల పంపిణీ, వికలాంగుల పిల్లల విద్య, ఆరోగ్యానికి భరోసాకు చంద్రబాబు నాయుడు గ్యారెంటీ ఇస్తున్నారని చెప్పారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీ అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్‌ని, టిడిపి బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) లను అఖాండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎన్టీఆర్ కాలనీలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక టౌను పరిధిలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఓటర్లతో నాయకులు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో ఇంటింటికి అన్నివిధాల మంచి చేసినట్లు చెప్పారు. ఆ మంచి కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకొని మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డిని సిఎం చేయాలని కోరారు.

టిడిపి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

జగ్గయ్యపేట : పట్టణంలోని పదోవార్డులో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, 10వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, మాజీ కౌన్సిలర్ కొర్రకూటి సైదులు, 11 వార్డు టిడిపి ఇన్చార్జి కొర్రకూటి వెంకటేశ్వర (బొబ్బిలి)లతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థులు ప్రజా నాయకులు, నిత్య సేవకులు, విజయవాడ ఎంపీగా కేశినేని శివనాద్ చిన్నిని, మన జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులుగా శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సంక్షేమంతోనే పేదల అభివృద్ధి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు అభివృద్ధి చెందుతున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కుమార్తె పద్మ ప్రియాంక అన్నారు. పట్టణంలోని మంగలి బజార్, ఆకుల వారి వీధి, విశ్వబ్రాహ్మణ వీధి లలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సోదరి బేబీ, వారి కుమార్తె పద్మ ప్రియాంక ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని బండిపాలెం గ్రామానికి చెందిన నెమలి సుధాకర్, నెమలి రామారావు, కోట నరసింహారావులు తెలుగుదేశం పార్టీ వారి అసత్యపు మాటలు నమ్మి టిడిపిలో చేరారు. జరిగిన పొరపాటును గ్రహించి తిరిగి సొంతగూటికి ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి ఉదయభాను పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వైసిపి పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా 54వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్ ఆధ్వర్యంలో సోమవరం వించిపేట గాంధీ బొమ్మ సెంటర్, ఆరు పంపులు బావి వీధుల నుండి కొండ ప్రాంతాల్లో ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని - మనసారా అభ్యర్థించారు. ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ పగటి వేషగాళ్ళు విజయవాడ పశ్చిమలోనే తిరుగుతున్నారు. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ పశ్చిమ నియోజకవర్గంపైకి పెత్తందారల ముఠా ఒక్కొక్కటిగా దండయాత్ర చేస్తోంది - బ్యాంకులను మోసం చేసికొల్లగొట్టిన డబ్బు మూటలతో వచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను ఓటు వేయండి అని కోరడం లేదని, మీరు డబ్బులు తీసుకుని ఓటు వేయకుండా ఇంట్లో ఉండండి అని చెబుతున్నారంటే ప్రజల హక్కులను కాలరాయడమే అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడవటమే అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ వహాబ్, అహ్మద్ భాయ్. (చందన్.). క్వాలిటీ ఖాదర్, ఎస్‌కె సలీం భాషి. జీఎంసి అల్తాఫ్, నజీర్. అహ్మద్. ఈ న్యూస్ శభాషి. మన్సూర్. డి శివ. తదితరుల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలోని ముతరాశిపాలెంలో గడపగడపకు తిరుగుతూ వైసిపి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ విజయవాడ పార్లమెంట్ వైసిపి అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని), తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి ప్రచారం నిర్వహించారు.


వత్సవాయిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం


తిరువూరులో కాంగ్రెస్ అభ్యర్థి తాంతియా ప్రచారం


వన్‌టౌన్‌లో ఆసిఫ్ ప్రచారం

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ కాలేశా ఎంపిటిసి మేడ తిరుపతిరావు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మేడ శ్రీనివాసరావు ఉప సర్పంచ్ మేడ మల్లయ్య వైసిపి నాయకులు పేరాబత్తుల ప్రదీప్ కట్ట ప్రసాద్ పేరాబత్తుల శ్రీరాములు కార్ల వెంకన్న తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుములంకలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం : సోమవారం సాయంత్రం అనుములంక గ్రామంలో వైసిపి నాయకులు ఇంటింటా, పర్యటించి, ఓట్లు అర్థించారు. ఈ సందర్భంగా, అభ్యర్థుల వివరాలతో కూడిన కరపత్రాలు, మేనిఫెస్టో వివరాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మళ్ళీ రాష్ట్రంలో వైసీపీ జెండా ఎగిరేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

గంపలగూడెంలో వైసిపి శ్రేణుల ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం : టౌన్ పరిధిలో వైసీపీ శ్రేణులు సమిష్టిగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం సాయంత్రం మెయిన్ రోడ్‌లో ఇంటింటా తిరిగి, వైసిపిని బలపరచాలని ప్రజలను కోరారు. గడిచిన ఐదేళ్లలో ప్రతి అర్హుడికి పింఛన్ ఇతర సంక్షేమ పథకాలు వచ్చించేందుకు తాము కృషి చేసినట్లు లబ్ధిదారులకు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే పథకాలు ఇంటికి చేరతాయని తెలిపారు.

ఎస్‌సి, బిసి కాలనీలో కూటమి ప్రచారం

స్థానిక టౌన్ పరిధిలో ఉన్న ఎస్సీ, బీసీ కాలనీలో సోమవారం రాత్రి కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు ఖాజా రవి కుమార్ నేతత్వంలో జరిగిన ఈ ప్రచారంలో పలువురు నాయకులు పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈవీఎం, కరపత్రాలు, మేనిఫెస్టో వివరాలను క్షుణ్ణంగా వివరించారు. రేపటి ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీ అభ్యర్థి కేసినేని (చిన్ని) శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసులను గెలిపించాలని కోరారు.

ప్రజలకు సేవ చేసేవారినే ఎన్నుకోవాలి

ప్రజాశక్తి - భవానీపురం : ఎన్నికల్లో నీతిమంతులనే ఎన్నుకోవాలని గాంధీదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నుంచి ఆయన పలు ముఖ్య కూడళ్లలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఓటర్ల అవగాహన ప్రచారం ప్రారంభంలో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎవరు ముందుకు వస్తారో వారికే ఓటయ్యాలని పిలుపునిచ్చారు. నగరంలో ప్రధాన కూడళ్లలో గాంధీ ప్రచారం నిర్వహించారు.

మరోసారి మోసపోవద్దు

ప్రజాశక్తి, గుడివాడ రూరల్: స్వార్థపరుడైన కొడాలి నానిని నమ్మి మరోక్కసారి మోసపోవద్దని కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కూటమి నాయకులు బొమ్ములూరు, శేరివేల్పూరు, సిద్ధాంతం, శేరిదింట్లకుర్రు, చిరిచింతల, నూజెళ్ల, బిళ్లపాడు, రామనపూడి, తట్టివర్రు, కాశిపూడి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల కష్టాన్ని పట్టించుకోని దోపిడిదారుడి పై కోపాన్ని, ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో చూపించాలని విజ్ఞప్తి చేశారు. కొడాలి నాని గుడివాడలో వ్యవస్థలన్ని సర్వనాశనం చేశాడని మీ అందరి మద్దతుతో గుడివాడ ఖ్యాతిని తిరిగి తీసుకొస్తానని హామి ఇచ్చారు.



ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి సుబ్రహ్మణ్యం

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - కంకిపాడు : కాంగ్రెస్ పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి వెలిసెల సుబ్రహ్మణ్యం ప్రచారం పెనమలూరు మండలంలోని గంగూరు, గంగూరు పవర్ ప్లాంట్ ఎనకమాల ఉన్న కట్ట పెనమలూరు సాలిపేట.ఒకటో వార్డు కట్ట .తాడిగడప శ్రీనగర్ కట్ట .తాడిగడప హరిజనవాడ పెద్దపులపాక, యనమలకుదురు లాకుల్ సెంటర్‌లో నిర్వహించారు. యనమలకుదురులో ఆయన మాట్లాడుతూ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన వలన సామాన్యులు నిరుపేదలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమిష్టిగా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, మహిళా సంఘం కార్యదర్శి. పుసులూరి పాత లక్ష్మి సిపిఎం నాయకులు సింహాచలం విసం సోమశేఖర్ మహిళా సంఘం నాయకురాలు కాట్రగడ్డ నాగమణి పాల్గొన్నారు.

గద్దె రామమోహన్ ప్రచారం



ప్రచారంలో గద్దె రామ్మోహన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుప్రీంహీరో సాయి ధరమ్ తేజ్‌పై రాళ్ళ దాడి జరిగినా పోలీసుల్లో ఏమాత్రం స్పందన లేదని టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ మోహన్ అన్నారు. జగన్‌కు గులకరాయి తగిలితేనే హత్యాయత్నం కేసు నమోదు చేసి పోలీసులు హడావుడి చేశారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ, కల్వరి స్కూల్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర సోమవారం ఉదయం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ సాయి ధరమ్ తేజ్‌పై రాయి దాడి దృశ్యాలు సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డు అయ్యాయన్నారు. అయినా పోలీసులు ఏవిధమైన కేసులు నమోదు చేయలేదన్నారు.

ఇబ్రహీంపట్నంలో వైసిపిపి రోడ్డు షో

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మైలవరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు పాల్గొన్నారు. ఎంపి అభ్యర్థి కేశినేని నాని నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : టిడిపి విజయం ప్రజలు ఎపుడో నిర్ణయించడం జరిగిందని, త్వరలోనే టిడిపి పాలన ప్రారంభమౌతుందని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక 11వ వార్డులో కూటమి అభ్యర్థులు వెనిగండ్ల రాము, వల్లభనేని బాలశౌరిల గుర్తులైనా సైకిల్, గ్లాస్ గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ యలవర్తి ప్రచారం నిర్వహించారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ లోని మూడవ వార్డులో అవనిగడ్డ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు గెలుపును కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం ఆయన మేనల్లుడు డాక్టర్ గంగాధర్ రాయుడు రమేష్ బాబు కుమార్తె ఉజ్వల ఎంపీపీ తుంగల సుమతి దేవి జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమాతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన రెండు ఓట్లను అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావుకు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - అవనిగడ్డ : నాగాయలంక మండలం ఈలచెట్ల దిబ్బ గ్రామానికి రెండవ ముక్కామల నాగభూషణంగా మండల బుద్ధ ప్రసాద్ చరిత్రలో నిలిచిపోతాడని ఆ గ్రామం మాజీ సర్పంచ్ చింత బసవయ్య ప్రశంసించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాగాయలంక మండలం ఈల చెట్ల దెబ్బ గ్రామంలో అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌర్యులు గ్రామస్తులతో కలసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ ఆనాడు ఇయ్యాల చెట్ల దెబ్బ గ్రామానికి దివంగత మండలి వెంకటకృష్ణారావు తాగునీరు సాగునీరు కోసం ఈల చెట్ల దెబ్బ గ్రామానికి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేశారని తీర ప్రాంత ప్రజల రక్షణ కోసం తుఫాను షెల్టర్ నిర్మించారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లోనే బుద్ధ ప్రసాద్ సైతం ఎత్తిపోతల పథకం మోటార్ల రిపేరు వచ్చిన సందర్భంలో దాదాపు 60 లక్షల రూపాయలతో మరమ్మతులు చేయించారన్నారు. . బుద్ధ ప్రసాద్, బాలశౌరి మాట్లాడుతూ ఎదురు మండి బ్రిడ్జి నిర్మించి దీవులలోని ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు సముద్రపు కోతకు గురికాకుండా గ్రామాలకు రక్షణ గోడలు కూడా కడతామని హామీ ఇచ్చారు.

కూటమి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని ఎనిమిదవ వార్డు లంకమ్మ మాన్యంలో టిడిపి బిజెపి బలపరిచిన జనసేన నియోజకవర్గ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహించారు. సోమవారం పార్టీ నాయకులు మండలి వెంకట్రాం సతీమణి సాయి సుప్రియ వెంకట్ రామ్ సోదరుడు సాయితో పాటు టిడిపి నాయకులు జనసేన పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సంక్షేమం అభివద్ధి సమపాళ్లలో కొనసాగించే బుద్ధ ప్రసాద్ బాలశౌర్లను గెలిపించాలని వారి గుర్తు గాజు గ్లాస్‌పై ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరుతూ వారు అమలు చేయబోయే సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటి ఇంటికి పంపిణీ చేస్తూ ఓట్ల అభ్యర్థించారు.

అసత్య ప్రచారాలకు ఖండన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఇటీవల కాలంలో ప్రింట్, సోషల్ మీడియాలో కృష్ణా విశ్వవిద్యాలయం, ఉపకులపతి మీద వస్తున్న కథనాలు పూర్తిగా అవాస్తవం, సత్యదూరం అనిసంబందిత విభాగం సంచాలకులు తెలిపారు. విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న కొంతమంది ఆచార్యులు వారి లబ్ది కొరకు దురుద్దేశ పూర్వకంగా అసత్య ప్రధారం చేయడం జరుగుతోంది. ఈ అసత్య ప్రధారాలపై సంబందిత విశ్వవిద్యాలయ అధికారుల వివరణ.పరీక్షల నిర్వహణ, మూల్యాంకను సకాలంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అవకతవకలు, నిర్లక్ష్యానికి తావులేదు. వీటిపై చేసిన ఆరోపణలు అవాస్తవాలని పరీక్షల నియంత్రణాధికారి ఖండించారు. పరిశోధనా విభాగంలో కూడా నిబంధనలకు అనుగుణంగానే పిహెచ్‌డి ప్రవేశాలు, పరిశోధనా గ్రంథాల సమర్పణ, డిగ్రీలు ప్రదానం చేయడం జరుగుతుందని విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ నిర్మాణాలన్నీ బిల్డింగ్ కమిటీ సిఫార్సులు మేరకు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఇంజినీర్ల పర్యవేక్షణలో నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలకు రాజీ పడకుండా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న దినసరి వేతన ఉద్యోగులు నియామకం అవసరం మేరకు ఎటువంటి సిఫార్సులకు తావు లేకుండా వారి నైపుణ్యంను పరీక్షించి తీసుకోవడం జరుగుతుంది. పై ఆరోపణలన్నీ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ఒకరిద్దరు ఉద్దేశపూర్వకంగ ఆచేశారన్నారు.

ఎన్నికల ప్రచార సామాగ్రి అందజేత

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక మండల వైసిపి కార్యాలయంలో బూత్ కమిటీల సభ్యులకు నమూనా ఇవిఎం బ్యాలెట్‌లు డోర్, సెల్‌ఫోన్ స్టిక్కర్లు మేనిఫెస్టోలో ఉన్న పథకాలు తెలియజేసే క్యాలెండర్లు తదితర ప్రచార సామాగ్రి మండల వైసిపి అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్.వి.కుటుంబరావు చేతుల మీదుగా అందించారు. పోలింగ్ బూత్‌కు వెళ్లిన ఓటర్‌లు రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుకు, ఎంపి అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)కు రెండు ఓట్లు కూడా రెండుసార్లు రెండో నెంబర్ గడిలో ఉన్న ఫ్యాను గుర్తుపై బట్టన్ నొక్కాలని ఓటరుకు విజ్ఞప్తి చేయాలని దిశా నిర్దేశాన్ని వారు తెలిపారు. సోమవారం సాయంత్రం డెమో కార్యక్రమానికి ప్రారంభించారు.

వైసిపి గెలుపునకు ప్రచారం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 11వ వార్డు దుర్గాపురంలో వైసిపి గెలుపునకై ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వల్ల తాము లాభపడ్డామని జగ్గయ్యపేట పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఉదయభానుకే మరోసారి పట్టం కడతామని ప్రజలు తెలియజేయడం సంతోషాన్నిస్తుందని, రానున్న రోజుల్లో వైసిపి గెలుపు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో సామినేని ఉదయభాను గెలుపు నిశ్చయమని, జగ్గయ్యపేట పట్టణాన్ని సామినేని ఉదయభాను మరింత అభివృద్ధి దిశలో తీసుకెళ్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక విసన్నపేట ఎస్‌బిఐ బ్యాంక్‌లో ఇటీవల పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని విస్సన్నపేట ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ మల్లా నళిని ప్రియదర్శిని సూచించారు. సోమవారం ఆర్థిక అక్షరాస్యత, సైబర్ మోసాలు అనే అంశంపై ఆమె ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పిన్ నెంబర్ గాని ఓటిపి నంబర్లు కానీ అపరిచితులకు షేర్ చేయవద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే లింకులు క్లిక్ చేయొద్దని సూచించారు. ఒకవేళ పొరపాటున మీ ఖాతాలో నగదు మాయమైతే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఆ తరువాత స్థానిక బ్రాంచ్లో ఫిర్యాదు చేయాలన్నారు. ఎస్‌బిఐ ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ నందమూరి రాజు, కె.సాయిబాబు,కే ప్రతిమ, ఎం అప్పారావు.ఖాతాదారులు పాల్గొన్నారు.

చేబ్రోలు భాస్కరరావుకు నివాళి



మొవ్వ: కౌలు రైతు సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు చేబ్రోలు భాస్కరరావు 3వ, వర్ధంతి కార్యక్రమం, జేజే నగర్‌లో సోమవారం జరిగింది. ఈసందర్భంగా భాస్కం రావు చిత్రపటానికి సీనియర్ నాయకులు మద్దుల బసవరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యద్దనపూడి మధు, నాయకులు బరిగెల భీమేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి బోలెం సుబ్రహ్మణ్యం అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కాకి రాజశేఖర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, విల్సన్, గంగాధర్ రావు, బత్తిన రామచంద్రరావు, భాస్కరరావు సతీమణి ఐద్వా జిల్లా అధ్యక్షులు చేబ్రోలు బసవపూర్ణ, లాజరు, సుబ్రహ్మణ్యం, రాజు, కొడాలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికి దోహదపడేలా సిపిఎం, సిపిఐ మేనిఫెస్టోలు

ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-విజయవాడ: సిపిఎం, సిపిఐ అభ్యర్థులు విడుదల చేసిన మేనిఫెస్టోలు అభివృద్ధికి దోహదపడేవిగా ఉన్నాయని, ఎన్నికల్లో ఆయా పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.సాంబిరెడ్డి, ఎంవి ఆంజనేయులు కోరారు. కస్తూరిబాయిపేటలోని బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్షాల మేనిఫెస్టోలలో తాము కృషి చేసే అంశాలను స్పష్టంగా పేర్కొన్నారన్నారు. విజయవాడ సెంట్రల్ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆస్తిపన్ను సవరణ చట్టం నంబర్ 44/2020 రద్దు, చెత్తపన్ను, డ్రైనేజీ ఛార్జీలు రద్దు, స్థానిక సంస్థలకు నిధులు, విధులు, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, నీటిమీటర్ల నిలుపుదల, ఫ్లైఓవర్‌లు బ్రిడ్జీలు పూర్తి, క్రొత్త బ్రిడ్జీల నిర్మాణం, విద్యుత్ ఛార్జీల తగ్గింపు, ట్రూఅప్ ఛార్జీల రద్దు, స్మార్ట్ మీటర్ల నిలుపుదల, పారిశ్రామికాభివృద్ధి, ఆసుపత్రుల భవనాలు, 200 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు తదితర ప్రజలకు మేలు చేసే అంశాలున్నాయని చెప్పారు. విజయవాడ పశ్చిమ సిపిఐ అభ్యర్థి కోటేశ్వరరావు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోపై అభివృద్ధికి తోడ్పడే అంశాలే ఉన్నాయన్నారు. వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి ప్రధానంగా నగదు బదిలీ మీదనే ఆధారపడ్డాయని స్పష్టమవు తుందన్నారు. కేవలం నగదు పంపిణీ పథకాల ద్వారానే అభివృద్ధి జరగదన్నారు. వైసిపి, ఎన్‌డిఎ కూటమి ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలు పరిశీలిస్తే పోటీపడి వివిధ సెక్షన్‌లకు నగదు పంపిణీని ప్రకటించటం తప్ప, పట్టణాభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి, ప్రజలపై భారాలు తగ్గించటానికి ఎలాంటి చర్యలు ప్రకటించలేదని చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్‌కు వెయ్యి మందికి పైగా నమోదు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో స్థానిక కెవిఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేశారు. కెవిఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నందిగామ నియోజకవర్గ అసెంబ్లీ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో మొత్తం 1968 ఓట్లకు గానూ శని, ఆది, సోమవారం లలో వారసుడిగా 492, 509, 614 కలిసి మొత్తం 1615 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 967 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాల్సి ఉంది. 1968 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో నందిగామ నియోజక వర్గానికి సంబంధించి సుమారు 1880 మంది ఓటర్లు ఉన్నారు. కాగా మిగతా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు వివిధ ప్రాంతాల నుంచి ఎన్నికల నిర్వహణ విధులకు వచ్చిన వారు ఉన్నారు. ఫారం 12 అప్లై చేయని వారుంటే ఈ నెల 7, 8 తేదీల్లో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది.

మైలవరంలో 749 మంది...

ప్రజాశక్తి మైలవరం : మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొని సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా 749 మంది తమ ఓటును వినియోగించుకున్నారని మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంపత్ కుమార్ సోమవారం తెలిపారు. 7, 8 తేదీల్లో కూడా ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు.

పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు

- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి - జిల్లా ఎన్నికల అధికారి డిల్లీరావు



ప్రజాశక్తి - నందిగామ : అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నందిగామలో నందిగామ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక కెవిఆర్ కళాశాలలో జరుగుతున్న పిఒ, ఎపిఒల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్, వీడియోల ప్రదర్శన ద్వారా వివిధ అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇస్తున్న తీరును పరిశీలించారు. పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ కేంద్రానికి వెళ్లిన తర్వాత నిర్వహించాల్సిన విధులను వివరించారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్‌ల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను స్వయంగా క్షుణ్ణంగా వివరించారు. 17 ఏ రిజిస్టర్, పీవో డైరీ, విజిట్ షీట్, ఫారం-14ఏ జాబితా, మాక్‌పోల్, పోల్, అసైన్డ్ ఓటర్లు, మార్క్‌డ్ కాపీ ఓటర్లు, సీయూ-1 ఓటర్లు, సీయూ-2 ఓటర్లు, క్లియరింగ్ మాక్‌పోల్ డేటా, క్లోజ్ బటన్, రీప్లేస్‌మెంట్ ఆఫ్ ఈవీఎం, వీవీప్యాట్స్ తదితర ముఖ్యమైన అంశాలపై కలెక్టర్ డిల్లీరావు వివరించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు

నందిగామ ఆర్‌వో స్థాయిలో సేవలందిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలనతో పాటు పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అనంతరం కలెక్టర్ డిల్లీరావు మీడియాతో మాట్లాడారు. ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 4, 5 తేదీల్లో 9,636 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలైనట్లు వివరించారు. 6న కూడా ప్రక్రియ సజావుగా జరగ్గా 7,8 తేదీల్లోనూ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌వోల స్థాయిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు (వీఎఫ్‌సీ) పనిచేస్తాయన్నారు. ఈ నెల 7, 9 తేదీల్లో ప్రత్యేక బృందాల ద్వారా హోం ఓటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హోం ఓటింగ్ సౌకర్యం పొందేందుకు 1,052 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఫారం-12డీ సమర్పించిన వైద్యులు, ఆర్‌టీసీ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది తదితర అత్యవసర సేవల సిబ్బందికి 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని కేంద్రీకృత పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ)తో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌వోల స్థాయిలోనూ పీవీసీల ద్వారా ఓటింగ్ సౌకర్యం కల్పించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కలెక్టర్ వెంట ఆర్‌వో ఇ.కిరణ్మయి, నందిగామ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్‌డీవో, ఆర్‌వో ఎ.రవీంద్రరావు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ నమోదును ఉపయోగించుకోండి

- ఎన్‌జిఒ అసోసియేషన్ నేత ఎ. విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఉద్యోగులు ఉపాధ్యాయులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ నమోదు చేయని వారికి ఆఖరి అవకాశంగా 7, 8 తారీకులలో పోస్టల్ బ్యాలెట్ ను వేసుకునే సౌకర్యాన్ని కల్పించారని, దాని ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్, కార్యదర్శి ఎండి ఇక్బాల్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. 5, 6 తారీకుల్లో పోస్టల్ బ్యాలెట్ ని వినియోగించుకోలేని ఉద్యోగులు, ఫార్ములాని దాఖలు చేయని ఉద్యోగులు, నేరుగా వారి ఓటు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ ఆఫీసులో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో ఓటును వేయాలని కోరారు. ఆర్వో ఆఫీసుల వద్దే ఫారం 12 ను పూర్తి చేయించి ఓటు వేసుకునే సదుపాయాన్ని కలిగిస్తారని తెలిపారు. విజయవాడ తూర్పు నియోజకవర్గానికి సంబంధించి సబ్ కలెక్టర్ ఆఫీసు ప్రాంగణంలోనూ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ప్రాంగణంలోనూ, విజయవాడ పశ్చిమానికి సంబంధించి భవానిపురం, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ తిరువూరు నియోజకవర్గాలకు సంబంధించి ఆయా ఆర్వో ఆఫీసుల్లో ఆ నియోజకవర్గ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. స్థానిక ఎన్జీవో హోంలో సోమవారం జరిగిన ఉద్యోగ సంఘాల నాయకుల సమావేశంలో ఎన్జీవో సంఘ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ ఇదే అంశంపై సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్లోనూ, విద్యాలయాల్లోనూ మిగిలిన, ఓటు హక్కు వినియోగించుకోలేని ఉద్యోగులందరి దృష్టికి తీసుకుని వెళ్లి వారిని పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేలా చూడాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎం.డి.షేక్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కూడా బాధ్యతగల పౌరులుగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వారందరూ వినియోగించుకునేట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.రమేష్, రాజబాబు, సిహెచ్ దిలీప్ కుమార్, విశ్వనాథ్, నాగేంద్ర, నగర శాఖ నాయకులు శ్రీరామ్, మధుసూదన్, గణేష్, రాధాకృష్ణ మహిళా విభాగం నాయకురాలు శివలీల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యాసాగర్

చెక్‌పోస్టులు దాటి తెలంగాణ మద్యం రవాణా

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. నియోజకవర్గానికి నాలుగు వైపులా అత్యంత ప్రతిష్టాత్మకమైన చెక్‌పోస్ట్‌లు ఉన్నాయి. అయినా మద్యం అక్రమ రవాణామాత్రం ఆగడం లేదు. వీటిలో నిరంతరం ఇరవై నాలుగు గంటలు సిబ్బంది వాహన తనిఖీకిలు చేస్తున్నారు. మరి ఆ చెక్ పోస్ట్ దాటి గుట్టలు గుట్టలుగా నందిగామకు ఎలా వస్తున్నాయో మరి. మూడు నాలుగు రోజుల్లో వరుసగా ఒక ఆటోతో సహా సుమారు 300 పైగా తెలంగాణ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత స్కూటిలో వంద తెలంగాణ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. మాగల్లు వద్ద బైక్‌పై తరలిపోతున్న 160 తెలంగాణ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. రాత్రి సుమారు 400 తెలంగాణ రాష్ట్ర మద్యం బాటిల్స్ పట్టుకున్నారు.


నందిగామలో తెలంగాణ మద్యం పట్టుకున్న దృశ్యం (ఫైల్ ఫొటో)

అత్యధిక అమ్మకాలే లక్ష్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ ఏఐ టెలివిజన్‌ల శ్రేణి ప్రారంభించడం ద్వారా టెలివిజన్ వ్యాపారం కోసం రూ.10వేల కోట్ల విక్రయాల మైలురాయిని చేరుకోవాలని లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు సంస్థ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ మోహన్‌దీప్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఏ టెలివిజన్ బ్రాండ్ అత్యధిక మైలురాయిని చేరుకోలేదని శామ్‌సంగ్ టెలివిజన్ విక్రయాలలో రికార్డు స్థాయి వ్యాపారం నిర్వహించే దిశగా ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. నియో క్యూఎల్‌ఇడి, 8కె ఎఐటివిలు, అత్యధిక మంది ఆకర్షితులవు తున్నారని తెలిపారు. ముఖ్యంగా వీటిలో లైఫ్‌లైక్ పిక్చర్ క్వాలిటీ, ప్రీమియం ఆడియోతో లీనవయ్యే వీక్షణ అనుభవ ఉంటుందని తెలిపారు. ఎప్పటికపుడు నూతన టెలివిజన్‌ల ఆవిష్కరణలకు అత్యధిక ప్రాధాన్యత శామ్‌సంగ్ ఇస్తుందని తెలిపారు.

చురుకుదనం, ఆరోగ్యం కోసం బాదం అవసరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకుగాను బాదంతో చేసిన వంటకాలు, బాదం తీసుకోవడం వలన పూర్తి ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రముఖ డైటీషియన్ రాజీవ్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో వేసవిలో చక్కటి ఆరోగ్యం ఆహార పదార్థాలు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక శక్తిని ఇచ్చేందుకు బాదం పప్పు, బాదం ఉత్పత్తులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మాంసకృత్తులు, విటమిన్‌ఇ, మెగ్నీషియం, వంటి 15 ముఖ్యమైన పోషకాలతో నిండిన బాదం పప్పులు సహజమైన, సుస్థిరమైన శక్తిని అందిస్తాయని, ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తా యన్నారు. అలాగే ఎన్నికల సమయంలో కూడా ఎక్కువ మంది వివిధ పనుల కారణ:గా బయట ఎండ వేడిలో తిరగాల్సిన పరిస్థితి ఉంటుందని అటువంటి వారికి కూడా ప్రతిరోజూ బాదం తీసుకోవడం వలన అలసట లేకుండా చురుకుగా ఉంటారని తెలిపారు.



హోండా షోరూం లక్కీడ్రా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సంతోష్ హోండా పది సంవత్సరాలు ముగించుకొని 11వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా తమ ప్రియమైన కస్టమర్ దేవుళ్లకు లక్కీ డ్రా నిర్వహించి ఎన్నో అద్భుతమైన బహుమతులు సోమవారం అందచేశారు. రింగ్ రోడ్డు వద్ద గల సంతోష్ హెూండా షోరూం నందు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంతోష్ హెూండా మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి శ్రీకాంత్, చైర్మన్ జగన్మోహన్ రావు చేతుల మీదగా బహుమతులు అందజేశారు. బంపర్ ప్రైజులు రిఫ్రిజిరేటర్, ఏసి, లాప్టాప్, టీవీ మరియు బంపర్ ప్రైస్ అయినటువంటి మారుతీ ఆల్టోని లక్కీ డ్రా ద్వారా నిర్వహించి కస్టమర్లకు అందజేశారు.